ప్రజాశక్తి

సోమవారం 28 జులై 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు బస్టాండ్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన రాజేష్ చిన్నపిల్లల హాస్పిటల్ ను ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ చిన్నపిల్లలకు మంచి వైద్య సేవలు అందించాలని, ప్రజల అభిమానం పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ మంత్రితో కలిసి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆస్పత్రి సేవలు ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కోరుకొండ అంజిబాబు, మద్దిగుంట శ్రీనివాసరావు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, నాదెళ్ల వెంకటరమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, ద్రాక్షాయిని ఉన్నారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎంఎల్ఎ ఇంటూరి

వడ్డెరులకు సామాజిక రక్షణ చట్టం తేవాలి

వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభలో వక్తలు

మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

వడ్డెరులకు సామాజిక రక్ష చట్టం తేవాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రోజులు పాటు నెల్లూరు నగరంలో జరగనున్న ఆ సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభలు నగరంలో ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం స్థానిక వీఆర్సీ సెంటర్ నుంచి ఆర్టీసీ సమీపంలోని ఏసుగు సుందరరామిరెడ్డి ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వడ్డెర సంఘం నాయకులు అనంతరం అక్కడ జరిగిన సభకు రాష్ట్ర నాయకులు చల్లా వెంకటయ్య అధ్యక్షత వహించారు. సభలో దయాకర్ మాట్లాడుతూ వచ్చే ఏడాదికి ఉండట వడ్డెర సంఘం ఏర్పాటైందన్నారు. అనేక పోరాటాలు నిర్వహించి, ఉద్యమాల పురిటిగడ్డ నెల్లూరులో తొలి రాష్ట్ర మహాసభలు జరుపుకుంటున్నామన్నారు. వడ్డెర వత్తిదారులకు కంకర, క్వారీలు, గ్రావెల్, ఎర్ర మట్టి కొండలు, పై వడ్డెర వత్తిదారులకు 50 శాతం హక్కు కల్పించాలన్నారు. వడ్డెరల భద్రతకు సామాజిక రక్షణ చట్టం చేయాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు పూర్తయిన నేటికీ సమాజంలో కొన్ని వర్గాల్లో ఉన్న వత్తిదారులు పైన సామాజిక దాడులు, దౌర్జన్యాలు, మహిళలు పైన అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల చిత్తూరులో వడ్డెర కుటుంబానికి చెందిన మహిళపై అత్యాచారం చేసి, హత్య చేసి బావిలో వేసిన ఘటన, నెల్లూరు జిల్లా అల్లూరులో డిగ్రీ చదివిన ఓ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసి చెరువులో పూడ్చి పెట్టిన ఘటన, గుంటూరు నగరంలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటన సమాజం సిగ్గుపడే విధంగా జరుగుతూనే ఉన్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు వడ్డెర వత్తిదారుల కుటుంబాలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఈ మహాసభ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య మాట్లాడుతూ చేతి వృత్తిదారులకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం వృత్తిదారులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఓ సిసిఐ జాతీయ గౌరవ సలహాదారులు గుంజి నరసింహారావు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎం. రామ్ ప్రసాద్, ప్రొఫెసర్ శివరాం, మహిళా నాయకురాలు లక్ష్మీదేవమ్మ, ఒసిసిఐ రాష్ట్ర అధ్యక్షులు శీనయ్య, బెల్లంకొండ శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ర్యాలీ

వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభల సందర్భంగా ఆదివారం నెల్లూరు నగరంలో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. స్థానిక వీఆర్సీ సెంటర్ నుండి బయలుదేరిన ర్యాలీ ట్రంకు రోడ్డు, ఆర్టీసీ మీదుగా ఏసుగు సుందరరామిరెడ్డి ఆడిటోరియం వరకు సాగింది. ఆ సంఘం జెండాలు చేతబూని నినాదాలు చేశారు. డప్పుల కళాకారుల నృత్యం చేస్తూ, ర్యాలీ చేశారు. నేడు ప్రతినిధుల సభ జరగనుంది.

ర్యాలీ నిర్వహిస్తున్న వడ్డెరులు

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న వైసిపి నేతలు

31న జగన్మోహన్‌రెడ్డి రాక

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 31న నెల్లూరు రానున్నారు. ఎన్నో రోజుల నుంచి వాయిదా పడుతూ వచ్చిన ఆయన పర్యటన ఎట్టకేలకు ఖరారైంది. వ రోజు ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో చెముడుగుంట సెంట్రల్ జైలు సమీపంలో ఏర్పాటుచేసే హెలిప్యాడ్‌లో దిగుతారు. అక్కడ నుంచి జైలుకు వెళ్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అవుతారు. ఇటీవల టిడిపి అల్లరిమూకల దాడిలో దెబ్బతిన్న మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి చేరుకుంటారు. అక్కడ ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మళ్లీ హెలికాప్టర్‌లో విజయవాడ బయలు దేరివెళ్తారు. జగన్ పర్యటన ఏర్పాట్లును ఆపార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌సి తలశిల రఘురాం,తో కలిఇ హెలిప్యాడ్‌ను పరిశీలించారు.

సిపిఎం నేత జివిబి కుమార్ అరెస్ట్

ఖండించిన ప్రజా సంఘాలు

సిపిఎం నాయకులు కుమార్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కందుకూరు, ఉలవపాడు

కరేడు బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఉన్న ప్రజా సంఘాల నాయకుడు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్‌ను ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటలకు పోలీసులు అరెస్టు చేశారు. కరేడు రామకృష్ణాపురం లో శనివారం ముగ్గురు గిరిజన మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఆదివారం బిసివైపా పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ కరేడు పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం నాయకులు జివిబి కుమార్ ఆ కార్యక్రమానికి జనాన్ని సమీకరిస్తున్నాడనే కారణంతో కందుకూరు పట్టణ పోలీసులు కుమార్ ను తెల్లవారుజామున 4.30 గంటలకు అరెస్టు చేసి సాయంత్రం 6 గంటల వరకు పోలీస్ కస్టడీలోనే ఉంచారు. స్వంత పూచికత్తుపై అనంతరం విడుదల చేశారు.

అరెస్ట్ అప్రజాస్వామ్యకం : సిపిఎం

కరేడు రైతులు తరుపున పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులు జివిబి కుమార్‌ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యకం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. కరేడు ఉద్యమాన్ని నీరుగార్చడానికి శనివారం ముగ్గురు గిరిజన మహిళలను అరెస్ట్ చేశారని, ఆదివారం సిపిఎం నాయకులు కుమార్‌ను అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాలు ఆపలేరన్నారు. పోలీసుల వైఖరిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె అజయ్ కుమార్, గుడ్లూరు, కందుకూరు సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, ఎస్ ఎ గౌస్లు కుమార్ అక్రమ అరెస్టును, పోలీస్ చర్యలను ఖండించారు.

రామచంద్ర యాదవ్‌ను అడ్డుకున్న పోలీసులు

కరేడు ఉద్యమానికి మద్దతు తెలపడానికి ఆదివారం ఆ ప్రాంతానికి వెళుతోన్న బిసివైపా అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్‌ను పోలీసులు నిర్భందించారు. శనివారం ముగ్గురు గిరిజన మహిళలను అరెస్ట్ చేసి, జైలుకు పంపిన నేపథ్యంలో అక్కడ రైతులకు మనోధైర్యం చెప్పడానికి ఆయన అక్కడకు వెళుతున్నాని పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం ఆయన తన నివాసం నుంచి అనుచరులతో కరేడు బయలు దేరారు. నెల్లూరు సమీపంలోని వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద నెల్లూరు రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు నేతృత్వంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. అక్కడకు వెళ్లడానికి వీలు లేదంటూ తెలిపారు. తాను రైతులను కలవడానికి వెళుతున్నానని, అనుమతించాలని కోరినా పోలీసులు ఒప్పుకోలేదు. కొద్ది సేపు పోలీసులు, రామచంద్రయాదవ్‌కు వాగ్వివాదం జరిగింది. అనంతరం అక్కడ నుంచి ఆయనను తమ స్వగ్రామానికి పంపారు.

మాజీ ఎఎంసి డైరెక్టర్ 'మల్లవరపు' మృతి

ప్రజాశక్తి -ఉలవపాడు

మండలంలోని ఉలవపాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎఎంసి డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మతి చెందారు.కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం వారి స్వగృహంలో సుబ్బారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా. మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు జాజుల రవి, అమ్మనబ్రోలు రమేష్, బడితల శివప్రసాద్ ,తొట్టెంపూడి మాల్యాద్రి , మల్లవరపు కోటిరెడ్డి, మిరియం మల్లికార్జున, రావినూతల రమేష్, కందగర్ల బ్రహ్మయ్య, గురవయ్య, ప్రభాకర్ నాయుడు ఉన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సిపిఎం

తోటపల్ల గూడూరులో..

ప్రజాశక్తి -తోటపల్లి గూడూరు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఆదివారం తోటపల్లిగూడూరు మండలం, ఇసకపాలెం సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక సబ్ స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్లకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్మార్ట్ మీటర్లు పెడితే వ్యతిరేకించాలని కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, మండల సిపిఎం కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిఐటియు కార్యదర్శి మారుబోయిన రాజా, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, వీరయ్య, అజ్జు, జానకి, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పై పోరుబాట కరపత్రం ఆదివారం విడుదల చేశారు. అదాని స్మార్ట్ స్పాట్ మీటర్లను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కే మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కె నాంచార్లు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఎ గౌస్ ,డి ఎం రాయుడు పాల్గొన్నారు.

కందుకూరులో..

13 మందితో ఏర్పాటైన నూతన కమిటీ

రోడ్డు మార్జిన్ కార్మికుల సమావేశం

13 మందితో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -నెల్లూరు : వేదాయపాలెంలోని మన్సూర్ భవన్ లో రోడ్డు మార్జిన్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ సమావేశంలో 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుట్టమ్మ., కార్యదర్శిగా షేక్ ఖాజావలి, పెంచలయ్య కోశాధికారిగా. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. సిఐటి యు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్,. నరసింహారెడ్డి. సంపత్ కుమార్, సుధాకర్, నాగేశ్వరరావు వారు మాట్లాడారు. రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు రోడ్డు మీద వ్యాపారం చేసుకునే క్రమంలో అనేక సమస్యలు వస్తాయని, కార్మికులంతా ఐక్యంగా నిలబడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కె. కష్ణమూర్తి, .వెంకటేశ్వర్లు,. తిరుపతయ్య.. ఎస్కే కాజావలి. తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన నిమ్మ చెట్లను పరిశీలిస్తున్న నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

నిమ్మ చెట్లు తొలగింపు దుర్మార్గం :వైసిపి

ప్రజాశక్తి -సైదాపురం : మండలంలోని మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలోని 793 సర్వే నెంబర్ లో గద్దల తిప్ప వద్ద కమ్మవారి పల్లిలో కాపు దశలో ఉన్న నిమ్మచెట్లను అధికారులు శనివారం తొలగించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న వైసిపి వెంకటగిరి నియోజకవరగ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆ నిమ్మ చెట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. రైతులను హీనంగా చూస్తున్న ప్రభుత్వం ఇదేనన్నారు. కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వైసిపి మండల మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్,ఉప సర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్ తదతరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల వినూత్న నిరసన

ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి -నెల్లూరు : కార్పొరేషన్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికుల కడుపులు కొట్టి కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు తొమ్మిదో వార్డులో పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బాలాజీ నగర్ సిపిఎం ఆఫీస్ సెంటర్ నుండి పూలే బొమ్మ వరకు వినూత్న రీతిలో మెడకు ఉరితాళ్లు తగిలించుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. మంత్రిగారు మా కడుపులో కొట్టొద్దు. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించొద్దు అంటూ నినాదాలు చేశారు. సిఐటియు నగర నాయకులు ఆర్ శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. కామాక్షమ్మ, నాయకులు సలోమి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ గత 13 రోజులనుంచి సమ్మె చేస్తుంటే నిమ్మకు నీరేత్తిన్నట్లు కూటమి ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే పిలిచిన టెండర్లను రద్దు చేసుకో వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగరనాయకులు పి సూర్యనారాయణ,కేవీ రమణారెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్యమ్మ,కొండమ్మ, చంద్రమ్మ, షబ్బీర్, మనోజ్, రమేష్,రాంబాబు, ముని మోహన్ బాబు, బాలు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ..

పారిశుధ్య పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించరాదని ఉరితాడు తగిలించుకుని నిరసన తెలిపారు.ఆదివారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రూరల్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఉరి తాళ్లు తగిలించుకుని, అయ్యప్ప గుడి సెంటర్ నుండి వేదయపాలెం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి. నాగేశ్వర్ రెడ్డి, ఎం. సుధాకర్ మాట్లాడారు. మంత్రి నారాయణ స్పందించి పారిశుధ్య కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కే. పెంచల నరసయ్య, సంపత్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేశ మూర్తి, సునీల్, వజ్రమ్మ, భారతి, నర్సింహులు, రత్నం పాల్గొన్నారు.

రూరల్లో నిరసన తెలుపుతున్న కార్మికులు

సమ్మెకు ప్రజా సంఘాలు మద్దతు

నెల్లూరు అర్బన్ : మున్సిపల్ కార్మికుల సమ్మెను బలపరుస్తూ కార్మిక, రైతు, దళిత, ప్రజా సంఘాలు తీర్మానం చేశాయి.ఆదివారం ప్రజాసంఘాలు, దళిత, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి ట్రస్టులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి కె. పెంచల నరసయ్య అధ్యక్షత వహించారు. పలు కార్మిక సంఘాలు, ప్రజా, దళిత సంఘాలు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల కడుపులు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం మున్సిపల్ కార్మికుల పనిని కాంట్రాక్టర్లు అప్పగించి చర్యలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నగరంలో పారిశుధ్యం పేరుకుపోయిందని,ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం స్పందించి , మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివి ప్రసాద్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు, ఐ ఎఫ్ టి యు నాయకులు రాంబాబు, రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి, ఎస్కే షాన్వాస్, గంగపట్నం రమణయ్య, ఐద్వా నాయకులు వినోదిని, కత్తి పద్మ, శంషాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర , ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె రషీద్, ఇన్సాద్ జిల్లా అధ్యక్షులు అజీజ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మున్నా, ఓపిడిఆర్ నాయకులు పి శివశంకర్, సి ఐ టి యు నాయకులు అత్తిమూరు శ్రీనివాసులు, పి. సూర్యనారాయణ, కత్తి శ్రీనివాసులు, నరసింహ పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

బాస్కెట్ బాల్ జట్లు ఎంపిక

కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా జూనియర్ బాల, బాలికల. బాస్కెట్బాల్ జట్ల ఎంపిక ఆదివారం కందుకూరు టిఆర్ఆర్ జూనియర్. కళాశాలలో జరిగింది. బాస్కెట్బాల్ క్రీడా ప్రాంగణంలో ప్రతిభ ఆదారంగా ఎంపికలు జరిగినవి. ఈ సెలక్షన్స్ కి. జిల్లా నుండి సుమారు. 30 మంది బాలురు, 25 మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనపరిచిన 12 మంది బాలురు, 12 మంది బాలికలను ప్రకాశం జిల్లా జట్టుకి ఎంపిక కాబడారు. వీరు ఆగసు14వ తేదీ నుండి 17వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జరిగే 10వ రాష్ట్రస్థాయి.జూనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని ఉమ్మడి ప్రకాశం జిల్లా. బాస్కెట్బాల్ అసోసియేషన్. ప్రెసిడెంట్ వలేటి . రవీంద్ర, అసోసియేషన్ సెక్రెటరీ. తొట్టెంపూడి సుబ్బారావులు తెలిపారు. ఈ సెలక్షన్స్ లో మార్కాపురం పిడి రమాదేవి, పిడి సుబ్రహ్మణ్యం, పిడి శ్రీనివాసరావు,. పిడి చిట్టెమ్మ. క్విస్ కళాశాల నాయుడు శివకుమారి,బాస్కెట్ బాల్ కొచ్ పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి కార్యాలయంలో ఆదివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి 1,08,422 రూపాయల గల 3 చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ ఎంత పెద్ద మొత్తంలో నైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. లింగసముద్రం మండలం చినపవనికి చెందిన ఇంకొల్లు కోటేశ్వరమ్మ 41136 రూపాయలు.లింగసముద్రం మండలం వీరరాఘవుని కోటకి చెందిన పోలవరపు శీనుకి 21500 రూపాయలు, గుడ్లూరు మండలం చెమిడిదపాడుకి చెందన కారసాల సరోజనమ్మకి 45,786రూపాయలు అందజేశారు.పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, మోతుకూరి పర్వతాలు, బోయపాటి వెంకటేశ్వర్లు, బోయళ్ళ కొండనాయుడు, ముళ్లపాటి మహేష్ మరియు ఇతర నాయకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు-శింగరాయకొండ హైవేపై ఆదివారం జరిగిన ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం ప్రకారం కందుకూరుకి చెందిన షాహిదా బేగం, ఆమె కుమారుడు ఇద్దరు కారులో ఒంగోలుకు బయలుదేరారు.ఓగూరు సమీపంలోని రవి గార్డెన్స్ వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని క్రాస్ చేస్తూ దానినే ఢీకొట్టారు.దాతో కారులో వున్న షాహిదా బేగం,అమె కుమారుడ్డు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఇద్దరిని ఒంగోలు రిమ్స్‌కి తరలించగా షాహిదా బేగం అక్కడ మతి చెందింది.కందుకూరు రూరల్ పోలీసులు పంఘట స్థలాన్ని సందర్శిచారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

గిరిజన మహిళలపై కక్షసాధింపు సరికాదు

ప్రజాశక్తి-కందుకూరు

రాజకీయ పార్టీల నాయకులు వారి స్వలాభం కోసం నోరులేని నిరుపేద గిరిజన యానాది మహిళలపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయడం హేయమైన చర్య అని గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాపట్ల వెంకటపతి పేర్కొన్నారు. ఆదివారం రామకృష్ణాపురం గ్రామం వెళ్ళి గిరిజనులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ . కనీసం పోలీస్ అధికారులు మహిళలు అన్న విషయం కూడా మరిచి అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం దుర్మార్గమనాన్రు. కూలి చేసుకుంటే గాని పూట గడవని అమాయక గిరిజన యానాది మహిళలపై అక్రమ కేసులు బనాయించడం వెనక కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన గిరిజన యానాది మహిళలను రాజకీయంగా హింసించడం వారిపై అక్రమ కేసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఈ విషయంపై గిరిజన యానాది మహిళలకు జరిగిన అన్యాయంపై న్యాయ విచారణ జరిపి వారిని విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన ప్రజా సంఘాలను కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. యానాది సంఘాల మహాకూటమి జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య ,యానాదులు చైతన్య వేదిక అధ్యక్షులు పొట్లూరు రవి ,మీడియా ప్రతినిధి నటరాజు, కత్తి శ్రీను, సలహాదారు కత్తి రాఘవులు, కత్తి రమణయ్య ,పొట్లూరు రామయ్య, పోట్లు హర్షవర్ధన్, పొట్లూరు లక్ష్మయ్య, నంబూరు రాఘవులు, యాదగిరి రమణయ్య ,కత్తి వెంకయ్య ,పొట్లూరు శ్రీనివాసులు, కత్తి రామయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న బాపట్ల వెంకటపతి

వ్యాధుల నివారణకు చర్యలు

నెల్లూరు : బుజబుజ నెల్లూరు 25వ డివిజన్ పరిధిలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కాలనీ 7వ వీధి ప్రాంతంలో నిలిచి ఉన్న మురుగునీటి పై బ్లీచింగ్ చల్లే కార్యక్రమం నిర్వహించారు. డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు యు శ్రీనివాసులు మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ ఏడో వీధిలో మురికి నీరు పోక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. డివైఎఫ్ఐ కార్యకర్తలు ఆ సమస్యను గుర్తించి వెంటనే ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టారన్నారు. డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తాడిపత్రి శ్రీనివాసులు. శాఖ కార్యదర్శి కష్ణమూర్తి. విజయ్ కుమార్. శంకర్. సురేంద్ర. సుమంత్. కాలేశా. ఎస్.కె జమాల్. సిపిఎం నాయకులు కొండ ప్రసాద్. సోమవరపు వెంకయ్య. ఎ తిరుపాల్. రవి పాల్గొన్నారు.

మురుగునీటిలో బ్లీచింగ్ చల్లుతున్న డివైఎఫ్ఐ నాయకులు

అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు పఠాన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ అబ్దుల్ కలాం రాష్ట్రపతి ఐనా నిరాడంబరంగా జీవించారని, పదవీవిరమణ తరువాత విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం కోసం పలు విద్యాసంస్థలలో ప్రసంగించి, విద్యార్థులను చైతన్య పరిచారని పేర్కొన్నారు. భారతదేశాన్ని అణుశక్తితో రక్షణపరంగా తిరుగులేని శక్తిగా మలిచారని వివరించారు. అనంతరం పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, ముఖ్య అతిథి ప్రసన్న, అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్, బి.శ్రీను, కిరణ్, అశోక్, సుభాని, రాజు, వెంకటేశ్వర్లు, వసంత్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విశ్వనాథరావుపేట పంచాయతీ, ఇబ్రహీంపేట, సిపిఎం కార్యాలయం ఎదుట ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి ఆదివారం బిఎంఆర్ యువసేన అధ్యక్షుడు సమీవుల ఆధ్వర్యంలో విశ్వనాథరావుపేట మాజీ ఉప సర్పంచ్ సాతుపాటి ఉదయ్ కుమార్, పటాన్, షకీల్, వేణు, అహ్మద్ భాషా, దయాకర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువసేన అధ్యక్షులు సమీవుల్లా, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిట్రగుంట అభివృద్ధి కమిటీ సభ్యులు సుభాని, గౌస్‌బాషా, సిరాజ్, నిజాముద్దీన్, ఉమర్, బిట్రగుంట అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, అధ్యక్షులు బర్నర్, మాజీ అధ్యక్షులు స్పర్జన్ రాజ్, ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు, ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

క్రీడలపై యువత దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : క్రీడలపై యువత దృష్టి సారించాలని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నరసాపురం ఎం.వి.ఆర్.ఆర్. పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జునతో పాటు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ నరేష్, సురేష్ పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భూమా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి ఆదివారం బిట్రగుంట రైల్వే ఎస్ఎస్ఇ మీనా కుమారి ప్రియాన్షి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, బిఎంఆర్ యువసేన అధ్యక్షుడు షేక్ సమీవుల్లా ఆధ్వర్యంలో ఆదరణ కేంద్రంలోని వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దల్లీపు శ్రీధర్, బిట్ర రమేష్, ఎస్ ఎస్ మీనా కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ రైల్వే మైదానంలో ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్నర్, అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానం చేసి గిఫ్టులను అందజేశారు. ముఖ్యఅతిథిగా మెయింటెనెన్స్ వాకర్స్ అసోసియేషన్ మాజీ ట్రెజరర్, రైల్వే సీనియర్ డ్రైవర్ పి.జీవన్ కుమార్ అందజేశారు. పిల్లలకు 20లీప్స్ సర్టిఫికెట్స్ ఫైల్స్‌ను పి.గోవిందరాజులు, యనమాల సుధాకరం, స్పర్జన రాజు, కుందుర్తి శ్రీనివాసులు అందజేశారు. షాల్వాస్‌ను బోయపాటి సుధాకర్ నాయుడు, పద్మావతి అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు స్పర్జన్ రాజ్ , సత్యనారాయణ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

చిన్న పెంచలయ్యకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఉదయగిరి : ప్రమాదవశాత్తు గాయపడిన చిన్న పెంచలయ్యకు ఆర్థిక సహాయంను జనసేన నియోజకవర్గ పిఒసి కొట్టే వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని గంగులవారి చెరువుపల్లి గ్రామంకు చెందిన తమ్ములూరి చిన్న పెంచలయ్య గతవారం నందిపాడు దగ్గర ప్రమాదం జరిగి చెన్నైలోని విజయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గ జనసేన పిఒసి కొట్టే వెంకటేశ్వర్లు తెలుసుకొని గంగులవారి చెరువుపల్లెలోని వారి కుటుంబ సభ్యులను కలిసి చిన్న పెంచలయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కాలుకి ఆపరేషన్ చేయాలని వారు తెల్పడంతో వైద్య ఖర్చుల కోసం తక్షణ సహాయంగా రూ.10వేల, జనసేన పార్టీ అడ్వొకేట్ కాకు మురళీ కృష్ణ, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ తరుపున రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, మండల అధ్యక్షులు కల్లూరి సురేంద్ర రెడ్డి, టిడిపి నాయకులు అనంతశెట్టి ఏడుకొండలు, ఇతర మండలాల అధ్యక్షులు పాలిశెట్టి శ్రీనివాసులు, రసూల్ పటాన్, రవి కుమార్, జనసేన మండల నాయకులు కుర్ర కృష్ణ, పసుపులేటి తిరుపతయ్య, పెట్లు కిరణ్ కుమార్ నేరుకట్టు కృష్ణ, విష్ణు, వెంకటేశ్వర్లు, హరి పాల్గొన్నారు.

పాతూరు బెంచ్ కోర్టును ఆధునికీకరించాలి

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని పాతూరులో ఉన్న బెంచ్ కోర్టు అన్యాక్రాంతానికి గురై నిరుపయోగంగా ఉన్నదని, దానిని ఆధునికీకరించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి తెలిపారు. ఈ బెంచ్ కోర్టును పాత రోజులలో గ్రామచావడిగాను రచ్చబండగాను జన్మభూమి వంటి సమావేశాలకు దానిని ఉపయోగించుకునేవారన్నారు. ఈ స్థలంలో గ్రంథాలయాన్ని నిర్మించి, విద్యార్థులకు చదువు వరులకు పోటీ పరీక్షలకు పాల్గొనే యువతకు ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. కావున కావలి శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ కావలి మున్సిపల్ కమిషనర్ ఈ స్థలాన్ని సందర్శించి ఈ విలువైన స్థలాన్ని ప్రజల అవసరాల కొరకు వినియోగించాలని కోరారు.

20వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 20వ వార్డుకు సంబంధించి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం నాయకుడు దిలీప్ కుమార్ రాయపాటి నేతృత్వంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనతొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ డైనమిక్ లీడర్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి నాయకత్వంలో 20వ వార్డు టిడిపి నాయకుడు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో 89,90 బూత్ కన్వీనర్స్ ఒంగోలు ప్రభుచరణ్ పాసం సాయినాథ్, భాషా, ఆవులమంద శ్రీనివాసులు, వార్డు నాయకులు కలిసి వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-కావలి : చెన్నాయిపాలెంలో గత మూడు సంవత్సరాలుగా గర్భసంచి కేన్సర్‌తో మంచానికే పరిమిత మైన శ్రీవాణికి ఆదివారం సంయుక్త సేవా సంస్థ సభ్యులు నేలపాటి వెంకటరమేష్, ఎం.వి.ఎన్. ప్రసాద రావు, లంకపల్లి శ్రీనివాస రావు, రామమూర్తి - మహేశ్వరి, వాకాటి మహేంద్ర -శ్రీదేవి, వేమూరు సురేష్ బాబు, సంయుక్త నత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, ఆమె శిష్య బృందం సహకారంతో రూ.13వేల నగదును, అళహరి రామకృష్ణ సహకారంతో మలం నిల్వబాగులు, బ్యాండేజ్‌లు, సంయుక్త సేవాసంస్థ నెలవారీ చందాదారుల సహకారంతో రూ.5వేల విలువ చేసే నిత్యావసరాలు అందజేసి చేయూతనిచ్చి ఆదుకున్నారు. సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా,పి ఐ జాఫర్ ఖాన్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

టిమ్స్ డ్యూటీలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కావలి : సింగల్ క్రూ (టిమ్స్) డ్యూటీ వల్ల డ్రైవర్ మహమ్మద్ రసూల్ ప్రాణాలు కోల్పోయాడని, ఈ విధానాన్ని రద్దు చేసి ఇద్దరు డ్రైవర్లను ఆర్టీసీ బస్సుల్లో ఏర్పాటు చేయాలని సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారదమ్మ ప్రకటనలో ఎపిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. రెండురోజుల క్రితం బెంగుళూరు - కావలి బస్సు డ్రైవర్ మహమ్మద్ రసూల్ గుండెపోటుతో బాధపడుతూనే విధి నిర్వహణలో బస్సులోని ప్రయాణీకుల ప్రాణాలను కాపాడి తాను స్టీరింగ్‌పై పడి ప్రాణాలు కోల్పోయారని ఆమె తెలిపారు. 'సింగల్ క్రూ డ్యూటీ' అతని ప్రాణాలను బలితీసుకుందన్నారు. హైటెక్ ప్రయివేట్ బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్ విధులు నిర్వహిస్తారు.. కానీ ఒక్క డ్రైవర్ మాత్రమే ఉండే ఆర్‌టిసి బస్సుల్లో ఇలాంటి డ్రైవర్ల ప్రాణాలు కోల్పోవలసిందేనా.. ఆ కుటుంబాన్ని శోక సాగరం నుండి ఎవరు బయటకు తెస్తారు.. కొడుక్కు ఉద్యోగం ఇచ్చినంత మాత్రాన రసూల్‌ను కోల్పోయిన కుటుంబానికి పెద్దను ఎవరు తెస్తారు అని ప్రశ్నించారు. రసూల్ వలె మరెవ్వరినీ కోల్పోకుండా ఆర్టీసీ రాత్రి ప్రయాణ - స్లీపర్ బస్సుల్లో వెంటనే సింగల్ క్రూ డ్యూటీని రద్దు చేయాలన్నారు. ఇద్దరు డ్రైవర్లు, కండక్టర్ ఉండేలా ఏర్పాటు చేయాలని శారదమ్మ కోరారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-కొడవలూరు

జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలని ప్రజలకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. సిపిఎం కొడవలూరు మండలం మూడో మహాసభ నార్త్ రాజుపాలెంలోని ఎఎంసి మార్కెటింగ్ యార్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం డోలా రామచంద్రయ్య సిపిఎం జెండాను ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు విద్యుత్ సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం మోడీ తీసుకొస్తే అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. దానికి వ్యతిరేకంగా రైతాంగం రాష్ట్రంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తే వైసిపి ప్రభుత్వం వెనక్కు తగ్గటం జరిగిందన్నారు. స్మార్ట్ మీటర్ల కోసం విద్యుత్ బిల్లులు పెంచేందుకు అప్పటి జగన్ ప్రభుత్వం రూ.17500 కోట్లు లంచం తీసుకుందని ఆయన ఆరోపించారు. అప్పట్లో శిరిడి సాయి ఎలక్ట్రికల్ ఒప్పందం చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో అలాంటి ఒప్పందాలు చేసుకుంటే అమెరికాలో కేసు పెట్టారన్నారు. ఇలాంటి ఒప్పందాలు చేసి ప్రజలపై భారం వేస్తున్నారని తెలిపారు. గతంలో ఆదాయం లేదని విద్యుత్ బిల్లులు నాలుగు సంవత్సరాలు వాడిన వాటిని కూడా వసూలు చేశారని తెలిపారు. ప్రతిఒక్కు పార్టీ సభ్యుడు సిపిఎం నిర్మాణానికి కట్టుబడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఆయన సభ్యులకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ కొడవలూరు మండలంలో పార్టీ సభ్యత్వాలు పెంచాలని ప్రతి సంవత్సరం మహాసభ సమావేశాలు జరుగుతున్నా యన్నారు. మండల సిపిఎం నాయకులు గోనె దయాకర్ మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం యల్లాయపాలెం గ్రామంలో అధికంగా వ్యవసాయ సంఘంలో పనులు లేకపోవడంతో పనుల కోసం ఎక్కువమంది నగరాలకు వెళ్లడం మండలం లో రాచర్లపాడు గణేశా చంద్రశేఖరపురంలో క్రబ్ ఆయిల్ మిల్స్ రైస్ మిల్లులు ఆక్వా రంగంలో ఐదు ఫ్యాక్టరీలో ఉన్నప్పటికీ ఇక్కడ స్థానికులకు ఉద్యోగాలు జరగటం ఇప్కోసెజ్ భూముల్లో పరిశ్రమలు నేలకోల్పి స్థానికులకు ఉద్యోగాలు కల్పించి కార్మికులను ఆదుకోవాలన్నారు. అనంతరం 11మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా సయ్యద్ మహబూబ్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోనె దయాకర్, భూలోకం కాంతారావు, డోలా రామచంద్రయ్య, తలారి నరసింహం, నాగమ్మ, వడ్లపూడి నరసయ్య, చిట్టిబాబు, యన్.సురేష్, కే.మాల్యాద్రి, ఎం.వెంకటసుబ్బయ్య, దేవసేనమ్మ సభ్యులుగా ఎన్నికయ్యారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శి మహబూబ్ బాషా

అదాని లాభాల కోసమే స్మార్ట్ మీటర్లు

ప్రజాశక్తి-కావలి

కరపత్రాలు అందజేస్తున్న వామపక్ష నాయకులు

అదాని లాభాల కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నాయని వామపక్షాల నాయకులు దుయ్యబట్టారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపు మేరకు ఆదివారం పాతూరు ఏరియాలో కెఎస్‌ఆర్ అపార్ట్మెంట్ల ప్రాంతంలో కొన్ని అపార్ట్మెంట్లు ఇళ్ల వద్ద ప్రజలను కలసి స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిస్తూ, వామపక్ష పార్టీల నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే ఇబ్బందులను ప్రజలకు వివరించి ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అదానీ లాభాల కోసం స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తుందని కరెంటు ఛార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీలు పెంచడమేకాక ఇంకా ప్రజలపై భారాలు వేసేందుకు స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకొచ్చిందని, ఇప్పటికే ట్రూ అప్ కరెంటు ఛార్జీలు పెంచినందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్ల విధానం మానుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆగస్టు నెల మొదటి వారంలో ఆందోళన జరుగుతుందని ఈ ఆందోళనలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు జి.మధుసూదనరావు, సిపిఐ నాయకులు దర్గాబాబు, బోసు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్.లక్ష్మారెడ్డి, స్త్రీ విముక్తి సంఘటన నాయకులు ఎల్.శ్యామల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సిపిఆర్ దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శ్రీ మేధా జూనియర్ కళాశాలలో జాతీయ సిపిఆర్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ శిక్షకులు బీద లక్ష్మానంద, ఛైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ ఛైర్మన్ కె.హరినారప రెడ్డి జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్లు పి. సాయి కుమార్, జి.హరినాథ్, శ్రీ మేధా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పి.జానకిరామ్, ప్రిన్సిపాల్ లోకేష్ పాల్గొన్నారు.

నీటిలోనే మోకాళ్లపై కూర్చొని నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నాయకుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

పొట్టేపాళెం, ములుమూడి కలుజులపై బ్రిడ్జిలు నిర్మించాలని కోరుతూ ఆదివారం పొట్టేపాళెం కలుజు వద్ద సిపిఎం నాయకులు మోకాళ్లపై కూర్చొని వినూత్నంగా నిరసన తెలియజేశారు. నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాలి వెంగయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ప్రజలు ఈ కలుజు మార్గం గుండా నిత్యం రోజుకు 12వేల వాహనాలలో 50వేల మంది ప్రయాణిస్తున్నారని, కలుజుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో ఉధృతంగా ప్రవహించే నీటి ప్రవాహం వల్ల ప్రయాణికులు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలో ఎంపి, ఇద్దరు మంత్రులు ఉండి కూడా ఈ కలుజులపై బ్రిడ్జిలు నిర్మించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలి చేస్తున్నారని తెలిపారు. కాబట్టి ఇకనైనా వారు వెంటనే స్పందించి పొట్టేపాళెం, ములుమూడి గ్రామాల కలుజులపై బ్రిడ్జిలు నిర్మించాలని కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అజయ్ తిరుపాలు, అల్లాడి గోపాల్, నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జగన్నాథ్, బుచ్చి మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, నాయకులు అట్లా అనిల్, జానాలక్ష్మీ ప్రసాద్, పాదర్తి మస్తానయ్య, ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, శ్రీపతి వెంకయ్య, పాదర్తి నారాయణ, పాదర్తి మస్తాన్, మబ్బు పుల్లయ్య, గడ్డం శివకుమార్, ఎస్కే అబ్దుల్లా, శ్రీపతి దయాకర్, వి వెంకట రమణయ్య, రాపూర్ రమేష్, గంగాల వెంకటరమణయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం, కొర్ర చిన్న వెంకయ్య, పసల. వెంకటరమణయ్య పాల్గొన్నారు.

మంచిమాట కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మ కూరు అర్బన్ : తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించే మంచిమాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం మానవ పరిణామ క్రమంలో స్త్రీ పాత్ర అనే అంశం పై ప్రధాన వక్త జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఆత్మకూరు లో తెలుగు ఉపాధ్యాయుని డాక్టర్ వేలూరు భారతి వివరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు సోమవరపు యానాదిరెడ్డి, గౌరవాధ్యక్షులు గోవిందరెడ్డి, సహధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎస్ వి రమణయ్య, కెవి శేషారెడ్డి, యానాదిరెడ్డి, వెలిశెట్టి నారాయణ రావు, ఆర్థిక కార్యదర్శి ఓ.సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు, రామయ్య స్వామి, ఏ.నరసింహారెడ్డి, ఓ.శ్రీనివాసరాజు, రామ్మోహన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.రవీంద్రకుమార్, కార్యదర్శులు శివరామిరెడ్డి, ఎన్ వెంకయ్య, బి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, అపర్ణ చక్రవర్తి, జయమ్మ పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే..

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఐ సీనియర్ నేతలను సత్కరిస్తున్న నాయకులు

పేద బడుగు బలహీన వర్గాల వారికి 100 సంవత్సరాల నుంచి అండగా నిలుస్తున్నది కేవలం ఎర్రజెండా మాత్రమేనని, సిపిఐ నాయకత్వంలో నెల్లూరు రూరల్ మండలంలో 2వేల ఎకరాలను, పంపిణీ చేసిన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలియజేశారు. ఆదివారం నెల్లూరు రూరల్ మండల సిపిఐ 23వ మహాసభలను ప్రారంభించారు. మహాసభకు కార్యదర్శి చిన్న అంకయ్య అధ్యక్షత వహించగా, సిపిఐ సీనియర్ నాయకులు మేకల జిల్లా కార్యదర్శి దామా అంకయ్య దశరథ రామయ్య సిపిఐ పతాకాన్ని ఎగరవేశారు. ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ సమితి నాయకులు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతికి సంతాపం తెలియ చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు, ప్రముఖులు దశరథ రామయ్య తదితరులు మాట్లాడారు. కేంద్రంలో మోడీ సర్కార్ రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తూ పాలనను సాగిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారం చేపట్టి దాదాపు 11 సంవత్సరాలు పూర్తి అవుతున్న నరేంద్ర మోడీ 68 దేశాలు తిరిగి వచ్చారే కానీ, భారతదేశంలో అల్లర్లు ఆపలేక పోయారని దుయ్యబట్టారు. వారిని పరామర్శించేందుకు వెళ్లేందుకు నరేంద్ర మోడీకి సమయం లేదని విమర్శించారు. ఇటువంటి వారా.. దేశాన్ని పాలించేది అని ఉద్వేగం చెందారు. వీరిపై పోరాటం చేసేందుకు సిపిఐ ఈనె 100 సంవత్సరాల చరిత్రతో ఒంగోలులో జరిగే ప్రతి రాష్ట్ర మహాసభలో సుదీర్ఘంగా చర్చించి పోరాటాల ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. అందుకని ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలకు నెల్లూరు రూరల్ ప్రాంతం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేశారు. అనంతరం రూరల్ నియోజక వర్గానికి నూతన కమిటీని 21మందితో ఏకగ్రీవంగా ఎన్నికైంది. కార్యదర్శిగా చిన్న అంకయ్య, సహాయ కార్యదర్శిగా అనిలారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సభలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పముజుల హరి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాల కొండయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, సంపోగు రమణయ్య, రూరల్ నియోజకవర్గం నాయకులు చల్లా నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాసభలో సీనియర్ నేతలు దశరథ రామయ్య, చల్లా నరసయ్య, తదితరులను ఘనంగా సత్కరించారు.

కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులివ్వాలి

ప్రజాశక్తి-కోవూరు

ఎన్నికైన నూతన కమిటీ

కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందించాలని కౌలు రైతులను గుర్తించి సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం కోవూరులోని కామ్రేడ్ సీతాపోలయ్య భవన్లో ఎస్‌కె చాంద్‌బాషా అధ్యక్షతన మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తుల్లూరు గోపాల్ మాట్లాడుతూ కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందించాలని కౌలు రైతులను గుర్తించి సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని భూయజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు చట్టం మార్పు చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అందరికీ వ్యవసాయ రుణాలు ఇవ్వాలని ఈ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెట్టకూడదని స్మార్ట్ మీటర్ పెడితే పగలగొట్టండి అని చెప్పి ఓటమి ప్రభుత్వం వేగవంతంగా స్మార్ట్ మీటర్ పెడుతున్నారని దుయ్యబట్టారు. కౌలు రైతులందరూ సంఘంలో చేరి వారి హక్కుల కోసం పోరాటం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం 9మందితో మండల కమిటీ ఎన్నుకున్నారు. కందిపాటి తిరుపతి కార్యదర్శిగా, కరకంబాక గోవర్ధన్ అధ్యక్షులుగా. ఎన్నికయ్యారు. నూతనంగా ఏర్పడిన ఈ కమిటీ భవిష్యత్తులో కౌలు రైతుల సమస్యల కోసం పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు.

ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై సమీక్షించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన మంత్రివర్గ ఉపసంఘం కొత్తగా ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై పున:సమీక్షించాలని నేతలారా ఇకనైనా మేలుకోరా ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు కె.వేణుగోపాల్ కోరారు. ఆదివారం స్థానిక ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబాటుకు గురై, జిల్లాలోని ఇతర ప్రాంతాలతో సమవద్ధిపొందని ఉదయగిరి లాంటి నియోజకవర్గాలను ప్రభుత్వం వివక్షచూపడం సరికాదన్నారు. చరిత్రపరంగా ఎంతో ప్రసిద్ధిపొందిన ఉదయగిరి స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి నిరాదరణకు గురైందన్నారు. జిల్లాకేంద్రానికి 135 కిలోమీటర్ల దూరమున్న ఈ ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలు దశాబ్దాలుగా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికీ స్వాతంత్ర్యం నాటి సింగల్ రోడ్లతో నానాయాతనలు పడుతున్నామన్నారు. సాగునీరు అందించే వెలుగొండ, సోమశిల, గండిపాలెం ప్రాజెక్టులు దశాబ్దాలుగా ఆయకట్టు రైతులను నిరాశకు గురిచేస్తున్నాయని వారు పేర్కొన్నారు. తాము ఆరేళ్లుగా ఉదయగిరి ప్రాంత వెనకుబాటు తనాన్ని గుర్తించమని స్థానిక, జిల్లా శాసనసభ్యులతో, మంత్రులతో, సీఎంతో పలుమార్లు విన్నవించామని, గవర్నర్, ఉపరాష్ట్రపతితో పాటు జిల్లా కలెక్టర్లను కలిశామని జనవిజ్ఞానవేదిక జిల్లా నాయకులు దస్తగిరి అహమద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉద్యమాన్ని అనేక రూపాలలో ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లామన్నారు. తమ అభ్యర్థనను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించాలని కోరారు. త్వరలో మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పి.నారాయణను జిల్లాఉద్యమ నేతలు కలవనున్నామన్నారు. ఈ సమావేశంలో పూర్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం ఉదయగిరి తాలుకా అధ్యక్షుడు ఖాదర్ బాషా, ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు కె. చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కలగానే మిగిలిన స్టేడియం నిర్మాణం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పరిశీలిస్తున్న సిపిఎం నేత డేవిడ్‌రాజు

ఆత్మకూరులో స్టేడియం నిర్మాణం కలగానే మిగిలి పోయింది. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మినీ బైపాస్ రోడ్డుకు సమీపంలో 2016-17 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఆత్మకూరు ప్రజల కోసం పది ఎకరాల స్థలంలో రూ.2కోట్ల వ్యయంతో స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో స్టేడియం నిర్మాణం చేపట్టారు. కొంతమేర పనులు జరిగాయి. అనంతరం గవర్నమెంట్ మారడంతో నిర్మాణం చేపట్టడానికి డబ్బులు రాకపోవడంతో ఆ స్టేడియం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. స్టేడియం నిర్మాణం పూర్తయితే ఆత్మకూరు పట్టణ ప్రజలు అక్కడ అనేక రకాల స్పోర్ట్స్‌తో విద్యార్థులు మానసిక ఉల్లాసంగా అభివృద్ధి చెందుతారని ఆశించారు. అయితే అర్ధాంతరంగా నిలిచిపోయి పిచ్చిమొక్కలతో స్టేడియం దర్శనమిస్తుంది.

ఆదివారం ఆత్మకూరు సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు అర్ధాంతరంగా నిలిచిపోయిన స్టేడియం ఉన్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజు నిత్యం వందలాదిమంది మినీ బైపాస్ రోడ్డులో వాకింగ్ చేయడం పరిపాటిగా మారింది. ఈ వాకింగ్ చేసే క్రమంలో వాహనాల రాకపోకల వల్ల వాకర్స్‌కు వాహనాలు తగలడం చాలా ఇబ్బంది కరంగా ఉంది. ఇప్పుడున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లకు, తప్పనిసరి వాకింగ్ చేయవలసి ఉంది. అందులో భాగంగా ప్రతినిత్యం పట్టణంలోని మహిళల అధికసంఖ్యలో ఈ మినీ బైపాస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేయడం జరుగుతుంది. అదే అర్ధాంతరంగా నిలిచిపోయిన స్టేడియం నిర్మాణం చేపడితే పట్టణ ప్రజలకు వాకింగ్ చేయుటకు అనువుగా ఉంటుందని ఆయన కోరారు. ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అభివృద్ధిని పరుగులు పెట్టించే వ్యక్తిగా పేరు ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి, స్టేడియం నిర్మాణంపై ఆలోచించి చొరవ తీసుకుంటారని ఆయన ఆశిస్తున్నట్లు అన్నారు.

1,2 తేదీల్లో జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఆగస్టు ఒకటో తేదీ, రెండవ తేదీ నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగపరుచుకోవాలని తహశీల్దారు కె.అనిల్ కుమార్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, డిఆర్‌డిఎ మాజీ ఛైర్మన్ జి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో పలు ప్రైవేట్ కంపెనీ వారు నిర్వహించే ఇంటర్వ్యూలలో, నిరుద్యోగ యువతీ యువకులు వారి ఒర్జినల్ సర్టిఫికెట్లతో హాజరయ్యి, ఉద్యోగ అవకాశాన్ని పొందాలని తెలియజేశారు.

ఎడ్ల పందెంలో విజేతగా చాముండేశ్వరి సీఫుడ్స్

ప్రజాశక్తి కోవూరు

కోవూరు మండలం గంగవరం గ్రామంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల పోటీల్లో నెల్లూరు జిల్లా గంగపట్నం గ్రామానికి చెందిన శ్రీ చాముండేశ్వరి సీఫుడ్స్ జట్టు ప్రథమ స్థానంతో గెలుపొందింది. బాపట్ల జిల్లాకు చెందిన నలమోతు గోపీకృష్ణ జట్టు ద్వితీయ స్థానం, మినగల్లు గ్రామానికి చెందిన మోచర్ల పార్టు ఎడ్ల జట్టు తృతీయ స్థానం, సౌత్ మోపూరు, మోపూరమ్మ తల్లి ఎడ్ల జట్టు నాల్గవ స్థానం. అల్లూరుకు చెందిన జరుగుమల్లి మోహన్కు చెందిన ఎడ్ల జట్టు ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఎం. ప్రేమకుమార్, బాబు, టి. శ్రీనివాసులు సురేష్, కె అన్వేష ఏ. ప్రేమ్, ఎన్. నిరంజన్, కె. అభిషేక్, మాధవ్, వంశీ, వెంకటరమణయ్య, కిషోర్, ప్రవీణ్, సాయి, బన్నీ, తదితరులు ఉన్నారు.

ప్రథమ బహుమతిని గూటూరు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు టీడీపీ సీనియర్ నాయకుడు గూటూరు శ్రీధర్ నాయుడుచే రూ.20,116, వెండి కప్పును అందచేశారు. అదే విధంగా రెండో బహుమతి సాధించిన బాపట్ల జిల్లాకు చెందిన నలమోతు గోపీకృష్ణ జట్టుకు పానేటి సుబ్బమ్మ కుటుంబ సభ్యులు రూ.15,116లు అందచేశారు. వెండి కప్పును అందజేశారు. తతీయ బహుమతి మినగల్లు గ్రామానికి చెందిన మోచర్ల పార్టు ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.10,116లను, వెండి కప్పును జై భీమ్ యూత్ అందచేశారు. నాల్గవ బహుమతి సౌత్ మోపూరు, మోపూరమ్మ తల్లి ఎడ్ల జట్టు అంబేద్కర్ యూత్ రూ.7,116లను వెండి కప్పును అందజేశారు. ఐదవ బహుమతిని అల్లూరుకు చెందిన జరుగుమల్లి మోహన్కు చెందిన ఎడ్ల జట్టు కైవసం చేసుకుంది. రూ.5,116లను వెండి కప్పును అంబేద్కర్ యూత్ అందజేశారు.

మంత్రి ఆనంకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు పట్టణంలో వెలసిన పురాతన శ్రీదేవి భూదేవి సమేత అలఘనాథ స్వామి దేవస్థానంలో ఆగస్టు 5వ తేదీ మంగళవారం నుండి 7వ తేది గురువారం వరకు శ్రీదేవి భూదేవి సమేత అలగనాథ స్వామి పుష్కరం మహోత్సవ కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ కుంభాభిషేకానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని స్వయంగా వారి స్వగృహానికి నెల్లూరుకు వెళ్లి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో సోమవరపు యానాదిరెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, కె.వి శేషారెడ్డి, పి సుధాకర్ రెడ్డి, వి శ్రీనివాస శర్మ, రామయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డికి ఎంఎల్ఎ నివాళులు

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు గ్రామ పంచాయతీలో టిడిపి నాయకుడు మాజీ ఎఎంసి డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం వారి స్వగృహంలో సుబ్బారెడ్డి పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని వేళ అండగా ఉంటారని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా.మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు జాజుల రవి, అమ్మనబ్రోలు రమేష్, బడితల శివప్రసాద్, తొట్టెంపూడి మాల్యాద్రి, మల్లవరపు కోటిరెడ్డి, మిరియం మల్లికార్జున, రావినూతల రమేష్, కందగడ్ల బ్రహ్మయ్య, గురవయ్య, ప్రభాకర్, నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో బుచ్చివాసి సత్తా..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సౌత్ ఇండియా యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలు పద్మ యోగా న్యాచురల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో చెన్నైలో ఆదివారం జరగగా నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడు గ్రామవాసి పాల్గొన్నారు. స్థానిక మండలంలోని కాగులపాడు గ్రామానికి చెందిన చెరుకు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బిళ్ళా రఘురామయ్య 67 సంవత్సరాలు మొదటి బహుమతి సాధించారు. ఆయన గత నెలలో కలకత్తాలో మూడు రోజుల పాటు జరిగిన యోగాపోటీల్లో ద్వితీయ బహుమతి ని సాధించి తెలుగువారి సత్తా చాటి చూపించారు.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 987 of 2024

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff
And
Sri.S.V.Ramachandra Rao
...Defendant

To
Sri.S.V.Ramachandra Rao, S/o. S.Venkateswara Rao, Aged Major, Occ: Employee,R/o. Senior Section engineer (Signal) Gudur, Nellore, A.P-524101.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 4,01,663-46ps to_wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-08-2025.

In case of your failure to attend before the Court on 28-08-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, **HYDERABAD**-50.